ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ

భారత ప్రజా పంపిణీ వ్యవస్థ (Public Distri bution Sys tem - PDS) ప్రపంచంలోనే అతి పెద్ద నెట్‌వర్క్‌తో కోట్లాది ప్రజల కు ఆహారభద్రత కల్పిస్తోంది. గత 60 ఏళ్లలో 4.6 లక్షల రేషన్ దుకా ణాలతో 195.9 మిలియన్ రేషన్‌కార్డుల ద్వారా 177.8 మిలియన్ కుటుంబాలకు (మొత్తం 981.3 మిలియన్ల జనాభాకు) పీడీఎస్ వ్యవ స్థ సేవలందిస్తోంది. ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాల వారిగా సర్వే చేసి అందించే పేదరిక స్థాయి నివేదికల ఆధారంగా పీడీఎస్‌ను అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో ఎనిమిదో దశకం నుంచే పసుపు, ఆకు పచ్చ రేషన్‌కార్డుల ద్వారా తక్కువ ఆదాయ వర్గాలకు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది.

పీడీఎస్ ధ్యేయాలు:

బియ్యం, కిరోసిన్, చక్కెర, గోధుమలు వంటి నిత్యావసర వస్తువులను ప్రభు త్వ రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం, రూరల్/ అర్బన్ ప్రాంతాల్లో కడు బీదవారిని గుర్తించి, వారికి ఆహారభద్రత కల్పిం చడం. 1996 నుంచి ప్రభుత్వం లక్షిత ప్రజా పంపిణీ విధానాన్ని (Targetted PDS) అమలు చేస్తోంది.

ధరలు పెరుగుతున్నప్పుడు కనీస ఆహార దినుసుల సరఫరాలు వారికి అందుబాటులో ఉండాలనేదే ఆలోచన. నిజంగా పేదలకు మాత్రమే.. అంటే భూమి లేని వ్యవసాయ కూలీలు, చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ చేతి వృత్తు లవారైన కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, రిక్షాకార్మికులు, పోర్టర్లు (Porters) మొద లైన వారిని మాత్రమే పీడీఎస్ పరిధిలో ఉంచి, ఏపీఎల్(APL) జనాభాను పరిధి నుంచి తప్పించడం.

ప్రభుత్వ యంత్రాంగం:

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, పౌర సరఫరాల కార్పొరేష న్‌లు పీడీఎస్ అమలును పర్యవేక్షిస్తున్నాయి. ప్రజా పంపిణీ వ్యవస్థకు అవ సరమైన బియ్యం, ఇతర ఆహార ధాన్యాలను ఫుడ్ కార్పొరేషన్ వ్యవస్థ ద్వారా సేకరించి, తక్కువ ధరలకు సబ్సిడీపై రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తారు. చౌక ధరల దుకాణాల డీలర్ల వద్దకు సరు కును రవాణా చేయడం, నిల్వ, నిర్వహణ బాధ్యతలు భారత పౌర సరఫరాల శాఖదే. దేశంలో ఉన్న మిగులు ఆహారధాన్యాలను నియం త్రించడం ప్రభుత్వం ముందున్న పెద్ద సవాలు. దీన్ని ప్రజా పంపిణీ వ్యవస్థతో మిళితం చేసి, ప్రభుత్వం తన సామాజిక ధ్యేయాలను నెరవేర్చుకొంటోంది.

ప్రజాపంపిణీ కోసం ప్రభుత్వం ఆహార సేక రణ విధానం (Fo od Procurement Policy) ఇతరత్రా ఆహారధాన్యాల ధరల్లో స్థిరత్వం సాధించడానికి దోహదం చేయాలి కానీ, కేవలం సబ్సిడీలపై ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి కాదు. పీడీఎస్ ద్వారా కొంత పరిమితి మేరకే ప్రభుత్వం ప్రజల ఆహార అవసరాలను తీర్చగలదు. తక్కువ నిర్వహణ ఖర్చులతో వికేంద్రీ కరించిన వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు మరింత లబ్ది చేకూరే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థను సమాయత్తం చేయాలి. స్మార్ట్‌కార్డులు, ఫుడ్ క్రెడిట్‌కార్డుల ద్వారా పునర్‌వ్యవస్థీకరించాలి.

పీడీఎస్ ద్వారా ఇతర పథకాలు..

అంత్యోదయ అన్నయోజన పథకం (ఏఏవై): చిన్న/సన్నకారు రైతు లు, గ్రామీణ చేతివృత్తులు, దినసరి వేతనం, విక్రయం మీద ఆధార పడినవారు, పూర్తి అంగవైకల్యులు, కుటుంబంలో ఎవరి సాయం లేని 60 ఏళ్ల పైబడిన వారి కోసం ఈ పథకాన్ని 2001 ఏప్రిల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. 2009 మార్చి నాటికి 14.53 లక్షల ఏఏవై కార్డులు పంపిణీ చేశారు.

అన్నపూర్ణ పథకం:

నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ పథకానికి అర్హులై, పెన్షన్ సౌకర్యాన్ని పొం దని, అర్హులైన సీనియర్ సిటిజన్లు ఈ పథకం ద్వారా పది కిలోల బియ్యాన్ని ఉచితంగా పొందొచ్చు. మార్చి, 2009 నాటికి 56,436 అన్నపూర్ణ కార్డుదారులు రాష్ట్రంలో ఉన్నారు.

జన కిరోసిన్ పరియోజన (జేకేపీ):

దీపం పథకం కిందకు రాని బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన నివ సించే) జనాభాకు నెలకు 10 లీటర్ల కిరోసిన్‌ను రాష్ట్ర ప్రభుత్వం సర ఫరా చేస్తోంది. మార్చి 1, 2009లో ఈ పథకం కింద 55,380 కిలోలీటర్ల కిరోసిన్‌ను విడుదల చేసింది.

బోగస్ కార్డుల ఏరివేత:

బోగస్ కార్డుల ఏరివేతకు ప్రభుత్వం అనేక ప్రయో గాలు చేసింది. దీని కోసం 1998-99లో ఫుడ్ కూపన్ పద్ధతిలో బియ్యం, కిరోసిన్, గోధు మల పంపిణీ పద్ధతి ప్రవేశపెట్టారు. రేషన్ కార్డులతో పాటు కూపన్లు స్వయంగా లబ్ది దారులే షాపులో చూపించి వస్తువులు పొందాలి.

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార వస్తువుల జారీ ధరలు, వివిధ కేటగిరీలు

కేటగిరి	సరుకు పరిమాణం	ధర (ఒక కిలో/లీటరు)
బియ్యం		
1. తెలుపు రంగు కార్డులు	నెలకు 25 కిలోలు మించకుండా ప్రతీ కుటుంబానికి సభ్యునికి 4 కిలోలు	రూ.2
2. పింక్ కార్డు దారులు (ఎ.పి.ఎల్ జనాభా)	నెలకు 10 కిలోలు	రూ. 9
3. అంత్యోదయ అన్నయోజన (ఏఏవై)	నెలకు 35 కిలోలు	రూ. 3
4. అన్నపూర్ణ లబ్దిదారులకు	నెలకు 10 కిలోలు	ఉచితం
గోధుమలు		
అన్ని రకాల కార్డుల వారికి	నెలకు 10 కిలోలు	రూ. 7
పంచదార		
తెలుపు రంగు కార్డు వారికి, ఏఏవై వారికి	నెలకు ఒక కిలో	రూ. 13.50
కిరోసిన్		
దీపం పథకం, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ లేని తెల్లకార్డుల వారికి, ఏఏవై లబ్దిదారులకు	నెలకు 10 లీటర్లు	రూ. 9.75
అన్నపూర్ణ పథకం లబ్దిదారులు	నెలకు 3 లీటర్లు	రూ. 9.75
ఉప్పు (అయోడైజ్డ్)		
(అన్ని రకాల కార్డుల వారికి)	నెలకు 1 ప్యాకెట్	రూ. 4.00
వంటనూనె		
పామ్ ఆయిల్ అన్ని కార్డుల వారికి	నెలకు 1 లీటరు ప్యాకెట్	రూ. 46.50

ఐరిస్ (IRIS) బయోమెట్రిక్ టెక్నాలజీ రేషన్ కార్డులు కంప్యూటరీకరణ ద్వారా అన్ని మున్సిపాలిటీ పరిధిల్లో లేమినేటెడ్ కార్డులను విడుదల చేశారు.

రేషన్ దుకాణాల సంఖ్య:

మార్చి 2009 నాటికి 42,637 రేషన్ షాపు లున్నాయి. వీటిలో 6,879 పట్టణ, 35,758 గ్రామ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో సగటున ఒక రేషన్ షాపునకు 535 కార్డులున్నాయి. ప్రతీ రేషన్ షాపు రెండు వేల మందికి సేవలందిస్తోంది. దేశం మొత్తం లో ఒక రేషన్ షాపునకు 1965 మంది సగటు ప్రమా ణంగా ఉంది.

గ్రామ ప్రాంతాల్లో ఒక రేషన్ షాపుకు 400 నుంచి 450 బీపీఎల్, 50 పింక్ కార్డులు, పట్టణ ప్రాంతాల్లో 500 నుంచి 550 బీపీఎల్, 250 పింకు కార్డులున్నాయి. కార్పొరేషన్ స్థాయిలో ఒక రేషన్ షాపునకు 600 నుంచి 650 బీపీఎల్, 250 పింక్ కార్డులున్నాయి.

సబ్సిడీ బియ్యం పథకం:

తెల్లకార్డుల వారికి రెండు రూపాయలకే సబ్సిడీ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. మార్చి 2009 నాటికి రాష్ట్రంలో 175.55 లక్షల తెలుపు, 14.53 లక్షల ఏఏవై, 56,436 అన్నపూర్ణ, 39.18 లక్షల పింక్ కార్డులు న్నాయి. మొత్తంగా 229.83 లక్షల ఐరిస్ కార్డులు పంపిణీలో ఉన్నాయి.

రేషన్ కార్డులు పొందడానికి అర్హత:

గ్రామ ప్రాంతాల్లో 20 నుంచి 60 వేలు, పట్టణ ప్రాంతాల్లో 24 నుంచి 75 వేలుగా బీపీఎల్ కుటుంబాల ఆదాయ పరిమితులను 2008-09లో ప్రభుత్వం నిర్ణయించింది.

మాదిరి ప్రశ్నలు

1. 2005-06 మొత్తం జారీచేసిన కార్డుల్లో తెల్లకార్డుల వాటా సుమారు? (2008, గ్రూపు - 2 పరీక్ష)

ఎ) సగం
బి) 60 శాతానికి సమీపం
సి) 75 శాతానికి సమీపం
డి) మూడో భాగం

2. 2008లో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రారంభానికి ముందు తెల్లకార్డు వారికి కిలో బియ్యాన్ని ఎంతకు అమ్మేవారు? (2008, గ్రూపు-2)

ఎ) రూ. 4
బి) రూ. 4.25
సి) రూ. 3.25
డి) రూ. 5.25

3. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) పథకం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

ఎ) ఏప్రిల్ 2001
బి) ఏప్రిల్ 2000
సి) జనవరి 1999
డి) ఫిబ్రవరి 1998

4. ఏఏవై పథకం లబ్ధిదారులు?

ఎ) భూమి లేని వ్యవసాయ కూలీలు
బి) గ్రామీణ చేతివృత్తుల వారు
సి) శాశ్వత అంగవైకల్యులు
డి) పైవన్నీ

5. అన్నపూర్ణ పథకం లబ్ధిదారులు?

ఎ) నిరాశ్రయులు
బి) ఎలాంటి ఆదాయ వనరులు లేనివారు
సి) జాతీయ వృద్ధాప్య పింఛన్ పొందని వారు
డి) పైవన్నీ

6. ప్రతి నెల పది కిలోల బియ్యాన్ని ఉచితంగా అందజేసే పథకం?

ఎ) ఏఏవై
బి) అన్నపూర్ణ
సి) దీపం
డి) ఏదీ కాదు

7. ప్రయోగాత్మక గోధుమ పిండి పంపిణీ పథకానికి సంబంధించి వీటిలో సరైంది?

ఎ) నవంబర్ 2005 నుంచి ప్రారంభం
బి) మొదట రంగారెడ్డి, వరంగల్, హైదరాబాద్ జిల్లాల్లో ప్రవేశపెట్టారు
సి) పది రూపాయలకు కిలో ప్యాకెట్‌ను సెప్టెంబర్ 2006 నుంచి అమలు చేశారు
డి) పైవన్నీ

8. రాష్ట్రంలో మార్చి 2009 నాటికి సుమారు ఎన్ని లక్షల ఐరిస్ కార్డులు జారీ చేశారు?

ఎ) 229
బి) 150
సి) 400
డి) 120

9. రేషన్ కార్డులు పొందడానికి గ్రామీణ ప్రాంతాలవారి వార్షిక ఆదాయ పరిమితిని రూ. 20 వేల నుంచి ఎంతకు ఎన్ని వేలకు పెంచారు?

ఎ) 50
బి) 60
సి) 75
డి) 24

సమాధానాలు

1 సి	2 డి	3 ఎ	4 డి	5 డి
6 బి	7 డి	8 ఎ	9 బి	